విసిలో పాల్గొన్న కలెక్టర్, జెసి, కమిషనర్

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, ఆర్‌టిసి చైర్మన్

రైతులకు అండగా ఆర్‌బికెలు : ఎంపీ

వల్లూరు : రైతులకు ఎప్పటికీ అండగా నిలవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారని కడప ఎంపీ వై.ఎస్. అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎపిఎస్ ఆర్‌టిసి చైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డితో కలిసి రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎప్పుడు అండగా నిలిచే ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వం అని అన్నారు. రైతు భరోసా కేంద్రంలో రైతుల కోసం నాణ్యమైన ఎరువులు, పురుగు మందులతో పాటు అగ్రికల్చర్ అసిస్టెంట్ అందుబాటులో ఉండి రైతులు వేసిన పంట పరిరక్షణకు తోడ్పాటుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి, మండల వైసిపి కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, శంకర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, జి. విశ్వనాథరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మురళీధర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మెచ్చిన ఉత్తమ అధికారి

కడప అర్బన్ : పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ ఏపి మోడల్ స్కూల్, సిబిఎస్ఇ జాయింట్ డైరెక్టర్‌గా వెళుతున్న మర్రాల వెంకట కృష్ణారెడ్డికి వీడ్కోలు సంఘాల ఉపాధ్యాయ బృందం తో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్స్ శనివారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఐదేళ్లలో ఆర్‌జెడి విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆయన చేసిన సేవలను కొనియాడారు. వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ తన వృత్తి నిర్వహణలో సహకరించిన విద్యాశాఖ అధికారులతో పాటు అన్ని విభాగాల అధికారులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఒకేషనల్ స్కూల్ కో-ఆర్డినేటర్ కొండారు శ్రీనివాసరాజు, ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, వేముగోపాలరావు, అనంతపురం జిల్లా వైసిపి నాయకులు ఓబులేశు, ప్రసాద్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ, స్కౌట్ అధికారులు వెంకటసుబ్బయ్య, శంకర్ రెడ్డి, బాలసుందరం, లక్ష్మీకర్ పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

వల్లూరు : కడప - తాడిపత్రి జాతీయ రహదారి గణేష్‌పురం వద్ద శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కడప నగరానికి చెందిన ప్రముఖ సుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ సునీల్ దత్తు, దిన్నప్రేమ్ వైద్యనిపుణులు డాక్టర్ నరేంద్రనాథరెడ్డి శిబిరంలో పాల్గొని వైద్యసేవలందిస్తారన్నారు. మండల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహిస్తున్నామన్నారు.

నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయం

కడప అర్బన్ : విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ హేమచంద్రారెడ్డి అన్నారు. శనివారం డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ యూనివర్సిటీలో నాలుగవ వార్షికోత్సవ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ యూనివర్సిటీ మంచి ప్రణాళికతో ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. 113 ఫ్యాకల్టీ పోస్టులు మంజూరు చేశామని, కోర్టులో ఉండడం వల్ల ప్రక్రియ పూర్తి కాలేదని తెలిపారు. యూనివర్సిటీలో అద్భుతమైన కళాఖండాలు ఉన్నాయని అభినందించారు. నాలుగు సంవత్సరాలుగా మంచి ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. డిగ్రీ, పీజీ అడ్మిషన్స్ సకాలంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఆర్కిటెక్ట్ యూనివర్సిటీ వీసీ ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ 110 ఎకరాలలో శాశ్వత భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైవీయూ వీసీ ఆచార్య సుధాకర్, రిజిస్ట్రార్ ఇ.సి. సురేంద్ర నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాలపై 'ఇంటాక్' కొత్త పుస్తకం

కడప అర్బన్ : జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, వారసత్వ సంపదలపై కొత్తగా పుస్తకం తీసుకురావాలని ఇంటాక్ నిర్ణయించింది. ఇంటాక్ (భారత జాతీయ కళా వారసత్వ పరిరక్షణ సంస్థ) ఆధ్వర్యంలో శనివారం సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఇంటాక్ జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ మానస కె. చిన్నప రెడ్డి మాట్లాడుతూ 15 ఏళ్ల కిందట కడప, సీతారామయ్య కన్వీనర్‌గా, ఎం. జానకిరాం కో- కన్వీనర్‌గా జిల్లా వారసత్వ విశేషాలతో పుస్తకం వెలువరించారని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, ఎన్నో మార్పులు సంతరించుకొన్న పర్యాటక, వారసత్వ ప్రాంతాల గురించి పూర్తిస్థాయి వివరాలతో పుస్తకం తేవాల్సి ఉందన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పోరుమామిళ్ల : పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ముఖ్యమంత్రి ఎంపిటిసి కలవకూరి రమణ ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గ స్థాయి మెగా ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం టిడిపి నాయకుడు రితీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోర్నమెంట్ మొదటి బహుమతి రూ. 50116, రెండవ బహుమతి రూ. 30116, మూడవ బహుమతి రూ. 15116 అందజేస్తామని తెలిపారు. యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యం పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

క్షుద్ర రాజకీయాలు చేసే పార్టీలను ఓడించాలి

కడప అర్బన్ : క్షుద్ర రాజకీయాలు చేసే పార్టీలను ఓడించి, వామ, ప్రజా పక్షాలను గెలిపించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీదేవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీలు 42 రోజులు వివిధ రూపాల్లో సమ్మెలు, ఆందోళనలు నిర్వహించి తమ హక్కులు సాధించుకున్నారని చెప్పారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడే ... బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ... మహిళా సాధికారత ... విస్మరించారని వాపోయారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, సిఐటియు ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.లక్ష్మీ దేవి, అంజలీదేవి, జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల సెక్టార్ నుంచి అంగన్వాడీ యూనియన్ నాయకులు హాజరయ్యారు.

ప్రభుత్వ అరాచకాలపై 'శంఖారావం'

కడప అర్బన్ : జగన్ మోహన్ రెడ్డి, వైసిపి నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాదమే శంఖారావం అని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ అన్నారు. శనివారం హరిటవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించిన నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్‌రెడ్డి ప్రభుత్వ దోపిడీని ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారని చెప్పారు. సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు గోపిశెట్టి నాగరాజు, గంధంప్రసాద్, పాణ్యం రామ్మోహన్, కరుణానిధి పాల్గొన్నారు. ప్రభుత్వం మొండి వైఖరిని, మంత్రుల ఆగడాలకు వ్యతిరేకంగా యువగళం తిరగని నియోజకవర్గాల్లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శంఖారావం చేపడుతున్నారని జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు.

మైలవరం పార్కు పునరుద్ధరణకు

కసరత్తు

- రూ.1.14 కోట్లతో పనులకు శ్రీకారం
- మూడు నెలల్లో పట్టాలపైకి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మైలవరం పార్కు పునరుద్ధరణ కసరత్తు ఊపందుకుంది. ఐదేళ్ల కిందట చేనేత కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించి 62.18 ఎకరాల విస్తీర్ణం కలిగిన పార్కులో తలపెట్టిన పలు అభివృద్ధి పనులు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో మూడు నెలల కిందట బదిలీపై వచ్చిన చేనేత జౌళీ శాఖ కలెక్టర్, కమిషనర్ల దృష్టికి మూలనపడిన పార్కు సమస్యను తీసుకెళ్లడంతో కదలిక వచ్చింది. కలెక్టర్, కమిషనర్ల ఆమోదం లభించిన అనంతరం

నిలిచిన మైలవరం పార్కు పనులు

రూ.1.14 కోట్లతో కూడిన పునరుద్ధరణకు ప్రతిపాదనలు అందజేసింది. ఎపిఇడబ్ల్యుఐడిసి కన్‌స్ట్రక్షన్ విభాగానికి పునరుద్ధరణ పనుల్ని అప్పగించింది. రూ.50 లక్షలతో ఎపిఇడబ్ల్యుఎస్ ఐడిసి విభాగం కామన్ ఫెసిలిటీ సెంటర్, హెల్త్‌సెంటర్, క్యాంటీన్, డ్రెయినేజీ వంటి సివిల్ పనులు, రూ.44 లక్షలతో విద్యుత్ సదుపాయం పునరుద్ధరణ పనుల్ని ఎపిఎస్‌పిడిసిఎల్, రూ.20 లక్షలతో తాగునీటి సదుపాయం పనుల్ని ఆర్‌డబ్ల్యుఎస్ డిపార్టుమెంట్లకు అప్పగించింది. ఆయా విభాగాలు పార్కు పునరుద్ధరణ పనుల్ని వేగవంతం చేయడం గమనార్హం. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం పునరుద్ధరణ పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. పార్కులోని 118 ప్లాట్ల కేటాయింపునకు చర్యలు తీసుకోనుంది. దరఖాస్తులను ఆహ్వానించే అవకాశం ఉంది. గతంలో దరఖాస్తులు చేసుకున్న 43 మంది ఆశావహులు మరోసారి దరఖాస్తు చేసుకోవాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. దరఖాస్తుల పరిశీలించిన అనంతరం లాటరీ పద్ధతిలో ప్లాట్లను అప్పగించనుంది. పార్కులో పవర్‌లూమ్ యూనిట్స్, పవర్‌లూమ్స్‌తోపాటు హ్యాండ్లూమ్ యూనిట్స్, డెయింగ్ యూనిట్స్, గార్మెంట్ యూనిట్స్ ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసింది. ఇక్కడి 118 యూనిట్లలో మూడు వేల మందికి ఉపాధి లభించనుంది. ఇక్కడ చేనేత కార్య కలాపాలు చేపట్టిన సంస్థలకు 15 శాతం రామెటీయల్ సబ్సిడీకి సిఫారసు చేయనున్నట్లు తెలుస్తోంది. ఆయా గ్రూపులకు చెందిన సభ్యుల పనితీరును ముగ్గురితో కూడిన అధికారుల కమిటీ పరిశీలన అనంతరం ఇండెంట్ ప్రకారం యార్న్ సబ్సిడీ లభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై చేనేతజౌళీశాఖ ఎడి జి.నాగరాజారావును సంప్రదించగా మూలనపడిన మైలవరం పార్కు పనుల పునరుద్ధరణను వేగవంతం చేసిన మాట వాస్తవమేనని, మూడు నెలల వ్యవధిలో పునరుద్ధరణ ప్రక్రియ పూర్తిస్థాయిలో పట్టాలపైకి ఎక్కే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నామని పేర్కొనడం గమనార్హం.

టిడిపి అధికారంలోకొస్తే ఉక్కు పరిశ్రమ సాధనకు కృషి

- నియోజవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాల భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువస్తే స్టీల్ ప్లాంట్ పరిశ్రమపై శ్వేత పత్రం విడుదల చేసి సాధన కోసం కృషి చేస్తామని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చదిపిరాల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం 'కడప ఉక్కు మన హక్కు'అనే నినాదంతో భూపేష్ రెడ్డి స్థానిక నారాపుర స్వామి దేవాలయం నుంచి పెద్ద దండ్లూరు వరకు పాదయాత్ర నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణరెడ్డి, శివనాథరెడ్డి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం కన్నేలూరు శివాలయం వద్ద భూపేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాలు చాలా వెనుకబడిన ప్రాంతమని విభజన హామీలు కడప హుక్కు నిర్మాణంచ రాయలసీమ అభివృద్ధి కోసం నివేదిక ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. 2018లో చంద్రబాబు నాయుడు ఉక్కు పరిశ్రమ కోసం శంకుస్థాపన చేస్తే, ఇదే జగన్మోహన్ రెడ్డి ఎన్నికల స్టంట్ కోసం ఆరు నెలల ముందు పరిశ్రమ కోసం శంకుస్థాపన చేయడం ఏమిటని ప్రశ్నించి,2 019 డిసెంబర్లో ఉక్కు పరిశ్రమ కోసం సున్నపురాళ్లపల్లెలో శంకుస్థాపన చేసిన జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరం గడిచిన ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని పేర్కొన్నారు. సొంత జిల్లా వాసి ముఖ్యమంత్రి అయితే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి లాగానే పాలిస్తారని ప్రజలు గంప గుర్తుగా నమ్మి ఓటు వేసి ముఖ్యమంత్రిని చేశారన్నారు. ఉద్యోగ అవకాశాలపై కానీ, జాబ్ క్యాలెండర్ కానీ ముఖ్యమంత్రి ఎక్కడ కూడా హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. రాయలసీమకు ఉక్కు పరిశ్రమ తలమానికమని కొనియాడారు. అనంతరం జనసేన పార్టీ నియోజకవర్గ కార్యదర్శి డాక్టర్ నాగార్జున, ఎర్రగుంట్ల నేత డేరంగుల జగదీష్ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పిల్లలను వివిధ రకాల టెక్నికల్ కోర్సులు చదివించి స్టీల్ ప్లాంట్ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. స్టీల్ ప్లాంట్ పరిశ్రమ ఎలాగో నిర్మించలేదు కనీసం గండికోట రాజోలి స్టీల్ ప్లాంట్ బాధితులకు చెల్లించాల్సిన పరిహారమైన ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూత్ లీడర్ నాగేశ్వర్ రెడ్డి, పెద్దదండ్లూరు రామచంద్ర, హనుమంతు, జింకల భాష, గైబు, దువ్వూరు మురళి, తులసి రెడ్డి, రాజారెడ్డి, జమ్మలమడుగు, మైలవరం, పెద్దమడియం మండలాలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం తెల్పుతున్న భూపేష్‌రెడ్డి, జనసేన నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

ప్రజాశక్తి-కలసపాడు

రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి వైసిపి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని చిత్త రాజమోహన్‌రెడ్డి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి కన్వీనర్లు, కో-కన్వీనర్లు, రథసారథులు, వాలంటీర్లు, ఎంపిటిసిలు, బూత్ స్థాయి లెవెల్ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 నుండి 70 శాతం పోలింగ్ బూతులలో ఓట్లు నమో దయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలలోకి ప్రచారానికి వెళ్లే ముందు ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించి వాటిని వారికి తెలియజేయాలని సూచించారు. అనంతరం ఎపి టూరిజం డైరెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రోటోకాల్ ఉన్న వ్యక్తులకు కూడా మాట్లాడే అవకాశం లేకుండా ఆరుగురు మండల నాయకులు చేస్తున్నారని ఆవేదన చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సగిలి సుదర్శన్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, కరెంటు రమణారెడ్డి, ఏపీ టూరిజం శాఖ డైరెక్టర్ పోకల, రామకృష్ణారెడ్డి, కలసపాడు మండల ఇన్‌ఛార్జి అంకన గురివిరెడ్డి,.జెసిఎస్ మండల కన్వీనర్, చిత్తా రాజశేఖర్ రెడ్డి, ఎంపిపి బోధనబోయిన నారాయణ, సింగల్ విండో అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, ఉప మండల అధ్యక్షులు అన్నారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపి రాజుపాలెం సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి, మహానంది పల్లి సర్పంచ్ డి. శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి ఎన్నడో? : ఆరిఫుల్లా

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రహరీని చూపుతున్న ఆరీఫుల్లా

నగరంలో అభివృద్ధి పనులు చేపట్టడం సంతోష కరమని, పనులు త్వరగా పూర్తి చేయాలని డిప్యూటీ మాజీ మేయర్ అరిఫుల్లా పేర్కొన్నారు. కడప నగరంలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6 నెలల నుంచి మున్సిపల్ అధికారులు చేపట్టిన అభివృద్ధిని తప్పు పట్టడం లేదని, కానీ అంగళ్ళ ముందు మురుగు గుంతలు తవ్వేసి పట్టించుకోక పోవడం దారుణమన్నారు. కృష్ణ సర్కిల్ నుంచి మచుపల్లి బస్టాండ్ సర్కిల్ వరకు అభివృద్ధి పేరుతో రోడ్లు తవ్వేసి గాలికి వదిలియడంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణదారులు యజమానులకు రూముల బాడుగలు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. యాకూబ్ సాహెబ్ మసీదు ప్రహరీ కూల్చి 4 నెలలు అవుతున్నా కనీసం మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదన్నారు. ప్రహరీ కూల్చడం వల్ల ఆవులు, పందులు బారెల్ గ్రౌండ్ లోకి వెళ్తున్నాయని వెంటనే మున్సిపల్ అధికారులు రోడ్ల మరమ్మతుల పనులను చేపట్టి, యాఖుభ్ సాహెబ్ మసీదు ప్రహరీ గోడను పునః నిర్మించాలని డిమాండ్ చేశారు.

డిఇఒ అనురాధను సన్మానిస్తున్న మేకల శివార్జున

నూతన డిఇఒకు సత్కారం

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మారెడ్డి అనురాధని ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల శివార్జున ఘనంగా సత్కరించారు. శనివారం డిఇఒ చాంబర్‌లో ఆమెకు పుష్పగుచ్ఛం ఇచ్చి దుశ్శాలువతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలలో అత్యధికులు ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడానికి ఎల్లవేళలా ముందుంటానన్నారు. విద్యారంగంలో జిల్లాను మొదటి స్థాయిలో నిలిపేందుకు ఉపాధ్యాయులందరూ కృషి చేయాలన్నారు. మేకల శివార్జున మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పారదర్శకంగా అమలు పరచాలని కోరారు. విద్యార్థుల స్థాయిని దృష్టిలో ఉంచుకుని తెలుగు మీడియం కూడా ప్రవేశపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగ అభివృద్ధికి తమ సంఘం కృషి చేస్తుందని, సహకారాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి. శేషగిరిరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి. సుదర్శన్ బాబు, మేంద్రగుత్తి గంగరాజు, కార్యదర్శులు మంజుల,సురేంద్ర పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలి

కలసపాడు : విద్యార్థులు పది, ఇంటర్ పబ్లిక్ పరీక్షలను చక్కగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీంవల్లి పిలుపునిచ్చారు. మండలంలోని పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ప్రిన్సిపల్ రెడ్డి జ్యోతి ఆధ్వర్యంలో పది ,ఇంటర్ విద్యార్థినులకు పబ్లిక్ పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దాదాపీర్, ఖాసీంవల్లి మాట్లాడుతూ విద్యార్థులు చక్కని చేతిరాతతో పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు బృంద చర్చలలో పాల్గొని పాఠ్యాంశాలపై చర్చించుకుంటే విషయం చాలాకాలం జ్ఞాపకం ఉంటుందన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. అనవసరమైన భయాందోళనలు వీడి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. విద్యార్థులకు పది,ఇంటర్ పబ్లిక్ పరీక్షలపై చక్కటి అవగాహన కల్పించిన దాదా పీర్, ఖాసీంవల్లిని ఉపాధ్యాయులు, విద్యార్థినులు సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విజయలక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

కచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాం

కడప : నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించామని, ఇంకనూ ఏవైనా అభ్యంతరాలు అందితే ఎప్పటికప్పుడు సవరిస్తామని ఇఆర్ఒ, ఎస్‌డిసి చంద్రమోహన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కమలాపురం నియోజకవర్గంలోని తహాశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాపై, ఎన్నికల సన్నద్ధతకు చేపట్టిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో కమలాపురం, చెన్నూరు, వల్లూరు, పెండ్లిమర్రి, సి.కె.దిన్నె, విఎన్ పల్లె తహాశీల్దార్లు ఐ. సుబ్రహ్మణ్యం, ప్రకాష్ బాబు, అమర్నాథ్, చంద్రశేఖర్ వర్మ, భాగ్యలక్ష్మి, ఇ. అమర్ నాథ్ పాల్గొన్నారు.

సాధారణ ఎన్నికలకు సమాయత్తం

- కలెక్టర్ వి.విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప

సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అంతా సమాయత్తం కావాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. శనివారం రాజధాని అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా రాబోవు సాధారణ ఎన్నికల సన్నద్ధం, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివిధ అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్)ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కార్యక్రమానికి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూషలతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. విసి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల వారీగా గత సం జనవరి నుంచి ఇప్పటివరకు 266019 ఎపిక్ కార్డులను జనరేషన్ చేశామని తెలిపారు. జిల్లాలోని మొత్తం 1941 పోలింగ్ స్టేషన్ల వద్ద ర్యాంపు, వీల్ చైర్స్, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, వెబ్ క్యాసిటింగ్ చేయడానికి అవసరమైన విద్యుత్ సౌకర్యాల వంటి మౌలిక వసతుల కల్పనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఈ నెల పూర్తవుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఇఆర్ఒలు, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులి వెందుల, ప్రొద్దుటూరు, కమలాపురం, మధుసూదన్, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశం, కౌసర్ బాను, చంద్ర మోహన్ ఎన్ఐసి అధికారి విజయ్ కుమార్ సిపిఒ వెంకట్రావు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ ఎన్నికల సూపరిడెంట్, కంట్రోల్ రూమ్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి : ఎస్‌పి

కడప అర్బన్ : రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది సన్నద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశించారు. వర్క్‌షాప్‌లో భాగంగా శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మైదుకూరు, బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గాల పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ ప్రణాళికపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదుతో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (అడ్మిన్) లోసారి సుధాకర్, ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, మైదుకూరు డిఎస్‌పి ఎస్.ఆర్ వంశీధర్ గౌడ్, సిఐలు, ఎస్ఐలు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, స్పెషల్ బ్రాంచ్, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే వ్యక్తిగత దూషణలు

ప్రజాశక్తి - కడప అర్బన్

డిప్యూటీ సిఎం తమ్ముడు అహ్మద్‌బాషా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిని వ్యక్తిగతంగా దుర్భాషలాడడం సరికాదని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బి.హరి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం హరి టవర్స్‌లో మీడియాతో మాట్లాడుతూ ఏ పార్టీ నాయకులైనా పార్టీ పరంగా విమర్శలు చేయవచ్చు కానీ వ్యక్తిగతంగా మాట్లాడడం అభ్యంతరకరమని పేర్కొన్నారు. తమ పార్టీ నాయకుడిపై వైసిపి నాయకులు దాడి చేశారని తెలిసి శ్రీనివాసరెడ్డి పోలీస్ స్టేషన్‌కి వెళ్తే అక్కడికి డిప్యూటీ సిఎం తమ్ముడు అహ్మద్‌బాషా తన మంది మార్బలంతో పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి, పోలీసులను దుర్భాషలాడడం అక్కడే ఉన్న శ్రీనివాసరెడ్డిని వ్యక్తిగతంగా దూషించడం చూస్తుంటే వారికి ఓటమి భయం పట్టుకుందని పేర్కొన్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉంటే ఏమనుకోవాలో అర్థం కావట్లేదని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వారికి సరైన బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గోపిశెట్టి నాగరాజు, గంధం ప్రసాద్, పాణ్యం రామ్మోహన్, కరుణానిధి పాల్గొన్నారు.

22లోపు దరఖాస్తులు చేసుకోవాలి

ప్రజాశక్తి - కడప

వైఎస్ఆర్ కడప జిల్లాలో ఉద్యోగాలకుగానూ ఇన్‌స్పెక్షన్ బంగ్లాలో 24 ఉద్యోగాల ఖాళీలకు ఈనెల 22న సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆర్అండ్‌బి పర్యవేక్షక ఇంజనీర్ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వాచ్‌మెన్ ఉద్యోగాలు 6, శానిటరీ వర్కర్స్ ఉద్యోగాలు 8, అటెండర్ ఉద్యోగాలు 10 ఉన్నట్లు తెలిపారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 16 నుంచి 22వ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. www.kadapa.ap.in వెబ్ సైట్‌లో దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకుని పూర్తి చేసి కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

బరితెగింపు!

ప్రజాదృష్టి

ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టడంలో వైఫల్యం వెక్కిరిస్తోంది. ఐదేళ్ల కిందట పోలీస్, అటవీ శాఖలు చేపట్టిన సంయుక్త నిఘా ఆశించిన సత్ఫలితాలు ఇవ్వలేదని అన్నమయ్య జిల్లా పీలేరు నియోజవర్గ పరిధిలోని కంభంవారిపల్లి మండలంలో స్మగ్లర్ల నిర్వాకం తెలియజెబుతోంది. స్మగ్లర్ల బరితెగింపు ఘటనలో అకారణంగా ఓ పోలీస్ మృతి చెందిన ఘటన ఆందోళన కలిగించింది. ఐదేళ్ల కిందటితో పోలిస్తే ఎర్రచందనం స్మగ్లింగ్ తగ్గుముఖం పట్టినట్లు పేర్కొంటున్న గణాంకాలపై సందేహాలు వ్యక్తమవుతుండడం గమనార్హం. కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల మీదుగా ఎర్రచందనం తరలిపోతుండడం తాజా ఘటనే తార్కాణం. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము సమయాల్లో స్మగ్లర్ల హవా నడుస్తూనే ఉంది. గతంలో ఐజి స్థాయి అధికారులు ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోదంపై టాస్క్‌పోర్స్ ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉంచడం తెలిసిందే. ఐదేళ్ల కిందట నుంచి టాస్క్‌ఫోర్స్ నిఘా కార్యకలాపాల పర్యవేక్షణను ఎస్‌పి స్థాయికి కుదించడంలో మర్మమేమిటనే సందేహాలు వ్యక్తమవు తుండడం గమనించాల్సిన విషయం. ప్రకృతి వనరుల్లో భూగోళంలోనే అరుదైన సంపద వృక్ష సంపద ఎర్రచందనం. తిరుపతి నుంచి కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలోని శేషాచల అడవుల్లో అపారంగా నిక్షిప్తమై ఉంది. ఇటువంటి అరుదైన వృక్ష సంపదను కాపాడుకోవాల్సిన బృహత్తర బాధ్యత పాలకులపై ఉంది. రాష్రానికి చెందిన ప్రజాప్రతినిధుల అండదండలు లేకుండా స్మగ్లింగ్ నడవడ మనేది అసాధ్యమని చెప్పవచ్చు. ఇటువంటి అరుదైన వృక్షసంపద సీమకే తలమానికంగా నిలుస్తోంది. ఇటువంటి ప్రత్యేకతల్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. రాజకీయ నాయకత్వం బాధ్యత మరింత హెచ్చు. రాజకీయం మామూళ్ల మత్తులో జోగుతున్న కారణంగా ప్రకృతి సమతుల్యత ప్రశ్నార్థకంగా మారింది. వృక్షజాతుల్లోనే అరుదైన వృక్షాలుగా ఎర్రచందనం, రక్తచందనం, మందారం, బిల్వ కల్పవృక్షాలుగా పరిగణన పొందిన సంగతి తెలిసిందే. ఇటువంటి అరుదైన వృక్ష జాతులను సంరక్షణ అరణ్య రోదనగా మారింది. ప్రభుత్వం ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధానికి సంబంధించి నిజాయతీ పరులైన ఉన్నత స్థాయి పోలీస్, ఫారెస్ట్ అధికారులను నియమించడం, ఖాళీలను భర్తీ చేయడం, ఆత్మరక్షణార్థం ఆయుధాలను సమకూర్చడం, వారి ఇతర అవసరాలకు ముఖ్యమంత్రి స్థాయిలో సహకారం అందిస్తే స్మగ్లింగ్‌ను అరికట్టడం సునాయాసమనే వాదన వినిపిస్తోంది. కడప జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న పలు ఘటనలు బరితెగింపును తలపించడం ఆందోళన కలిగింది. సార్వత్రిక ఎన్నికల ముంగిట అధికార, ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలు సాగించడం సహజం. కానీ ప్రతిపక్షాల ప్రజాస్వామిక రాజకీయాలను అడ్డుకునే స్థాయిలో ఉండడం అభ్యంత రకరం. ఇటీవల కడప జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని ముద్దనూరు మండలంలో ప్రతిపక్షాల కార్యకలాపాలకు అడ్డు తగలడం అప్రజాస్వామికం. అధికార, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు పరస్పరం భౌతికదాడులకు పాల్పడడం, రాళ్లు రువ్వుకోవడం వంటి ఘటనలకు పాల్పడడం ఆందోళనకరం. కడప జిల్లా కేంద్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు ఆయుధాలతో దాడులకు పాల్పడడం, ఒకరు గాయాల పాలు కావడం చర్చనీయాంశంగా మారింది. ఇటువంటి అప్రజాస్వామిక ధోరణులకు ఎవరు పాల్పడినా క్షమార్హం కాదనే సంగతిని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

విలేకరులతో మాట్లాడుతున్న ఎన్.తులసిరెడ్డి

వైఎస్ఆర్ ఆశయాల కోసం కాంగ్రెస్‌లోకి రండి

ప్రజాశక్తి - వేంపల్లె

వైఎస్ఆర్ ఆశయాల కోసం కాంగ్రెస్ పార్టీలోకి రండని పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి చిత్తుచిత్తుగా ఓడిపోతుందని తెలిపారు. సిఎం జగన్ పని కూడా అయిపోయిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు వైసిపి ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు చెప్పారు. రైతులు రగిలిపోతుండగా, మహి ళలు మండిపడుతున్నారన్నారు. నిరుద్యోగులు కూడా నిరాశతో ఉన్నట్లు తెలి పారు. సర్పంచ్‌లు, కాంట్రాక్టర్లు కసితో ఉన్నారన్నారు. రాష్ట్రం అప్పులు, అవినీతి, అరాచకం, మద్యం, జూదం, గంజాయి, బూతుల ఆంధ్రప్రదేశ్‌గా తయారైనట్లు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 10ఏళ్ల అరణ్యవాసం ముగిసిందన్నారు. కార్యక్రమంలో ఎఐసిసి సభ్యుడు ధ్రువకుమార్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి బాలం సుబ్బరాయుడు, మండల ఉపాధ్యక్షుడు బద్రీనాథ్, మండల కాంగ్రెస్ నాయకులు రవి, శివయ్య పాల్గొన్నారు.

అధికారులు వేధించడం మానుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

చాలీచాలని వేతనాలతో బతకలేక కడుపు మండి కార్మికులు ప్రజాస్వామ్యయుతంగా ఆందోళనా కార్యక్రమాలు చేపడితే.. దాన్ని సాకుగా చూపి అధికారులు, ప్రజా ప్రతినిధులు కార్మికులను వేధించడం మానుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్య నారాయణ, పట్టణ కార్యదర్శి విజయకుమార్ పేర్కొన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రొద్దుటూరు మున్సిపాల్టీలోని కార్మికులు దాదాపు 20 ఏళ్ల నుంచి తక్కువ వేతనాలతో బతుకీడుస్తున్నారన్నారు. తమ వేతనాలు పెంచుకోవాలంటే ధర్నాలు చేయడమో, గత్యంతరంలేని పరిస్థితుల్లో సమ్మె చేయడమో జరుగుతోందన్నారు. ప్రభుత్వాలు మారినా కార్మికుల తలరాత మాత్రం మారడం లేదన్నారు. కార్మికులు ఆందోళనా కార్యక్రమాలు చేస్తున్నారనే కారణంగా డివిజన్లు మార్చడం, బెదిరింపులకు దిగడం జరుగుతోందన్నారు. రోడ్లు ఊడ్చుకొని, మురికి కాలువలు శుభ్రం చేసే కార్మికులపై ఇలాంటివి తగదని సూచించారు. వేధింపులు మానుకోని పక్షంలో కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనా కార్యక్రమాలకు దిగాల్సి వస్తుదని వారు హెచ్చరించారు. సమావేశంలో ఆటో సంఘ కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కార్మిక నాయకులు

నేడు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప సహకారంతో శ్రీ సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి మాస్టర్ సూర్య వారి చిన్నారులచే క్లాసికల్, జానపద నృత్యాలు ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

మాజీ సర్పంచ్‌కు 'రెడ్యం' పరామర్శ

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన అప్పనపల్లె మాజీ సర్పంచ్ పట్టుపోగుల పుల్లయ్యను ఎపిఎస్ ఆర్‌టిసి జోనల్ మాజీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి శనివారం పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పుల్లయ్యకు చేయి విరిగింది. బెంగళూరులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది వచ్చారు. ప్రొద్దుటూరులోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయనను రెడ్యం పరామర్శించి, జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. పుల్లయ్య త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

అన్నదానం చేస్తున్న శ్రీనివాసులు, విద్యార్థులు

విద్యార్థులచే అన్నదానం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో శనివారం వృద్ధులకు జిల్లా పరి షత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్నదానం చేశారు. పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని వృద్ధాశ్ర మంలో 10వ తరగతి విద్యార్థులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కలిసి తన పట్టిన రోజు వేడుకలను అనాథ వృద్ధుల సమక్షంలో చేయడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు సేవాతత్పరతతో వృద్ధులకు అన్నదానం చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు కుటుంబ సభ్యులు, విద్యార్థులు, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

అహ్మద్‌బాషాపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కడప ఎమ్మెల్యే అంజాద్ బాషా సోదరుడు అహ్మద్ బాషాపై పోలీసులు కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి మైనారిటీ విభాగ జిల్లా సంయుక్త కార్యదర్శి కమలాపురం గౌస్ మొహిద్దీన్ కోరారు. మండలం పరిధిలోని సర్వర్‌ఖాన్‌పేటలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అహ్మద్ బాషా కడప నగరంలోని మైనారిటీలపై దాడులకు పాల్పడుతుండడం,భూకబ్జాలకు దిగుతూ అరాచకాలు సాగిస్తున్నారని ఆరోపించారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డిపై దాడి చేస్తామంటూ మాట్లాడడమే కాకుండా, అసభ్య పదజాలంతో పార్టీ శ్రేణులను రెచ్చ గొట్టేలా ప్రవర్తించడం పద్ధతి కాదని హెచ్చరించారు. శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడం అది వారి నిర్లక్ష్య కారణమన్నారు. ప్రభుత్వ అండదండలతో పోలీసులు ఇలా ప్రవర్తించడం ఆ శాఖకే చెడ్డ పేరన్నారు. ఇప్పటికైనా పోలీసులు విచారణ చేసి కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న గౌస్ మొహిద్దీన్

'ఉపాధి' పనులు ప్రారంభం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో ఉపాధి హామీ ద్వారా పలురకాల పనులు ప్రారంభమయ్యాయి. కెసి కాలువకు పూర్తిగా నీరు నిలిచిపోవడంతో ఉపాధి పనులు ప్రారంభించారు. పదుల సంఖ్యలో ఉన్న కూలీల సంఖ్య ఈ నెలలో రెండు వందల వరకు చేరుకుంది. కూలీలు కూడా ఉపాధి పనులకు హాజర వుతున్నారు. కెసి కెనాల్, వంకలోలో పూడికతీత పనులు, పంట కాలువలు, చెరువులలో పూడికతీత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉపాధి ఎపిఒ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. రూ.150 నుంచి రూ.240 వరకు కూలి పడుతుందని కూలీలు తెలిపారు. సిద్దారెడ్డిపల్లె వద్ద కెసి కెనాల్ కాలువపై పూడికతీత పనులు చేపడుతున్నారు. పల్లవోలు, నాగులపల్లె, ఖాదర్ పల్లె, మడూరు, నెర్రవాడ గ్రామాల్లో హౌసింగ్ పనులు చేపడుతున్నారని తెలిపారు. ఈ నెల చివరికి కూలీల సంఖ్య 1000కి పెరుగుతుందన్నారు. మార్చి నెలలో 3వేల మందికి ఉపాధి పనులు చూపుతామని తెలిపారు. జాబ్ కార్డ్ కలిగిన వారికి పనులు చూపుతున్నామని ఎపిఒ వివరించారు.

కెసి కెనాల్ కాలువలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలు

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు పెన్నా పరిసర ప్రాంతాల్లో ఇసుక యథేచ్ఛగా అక్రమ రవాణా సాగుతోందని సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాసు పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్జీఓ హోంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా జమ్మలమడుగు పట్టణంలో పగలు, రాత్రి అనే తేడా లేకుండా అక్రమంగా కొందరు అధికార పార్టీ నాయకులు ఇసుకను తరలిస్తూ దందా కొనసాగిస్తున్నారని తెలిపారు. పెన్నానదిలో ఇసుకను తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత అనే చందంగా ఉందన్నారు. అధికారులేవరూ పట్టించుకోవడం లేదన్నారు. జమ్మలమడుగు పెన్నా నదికి చుట్టుపక్కల గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఎగువ ఉన్న మైలవరం జలాశయంలోకి శ్రీశైలం వాటర్ వచ్చినా, గండికోట ప్రాజెక్టుకు వాటర్ వచ్చినా ఆ నీరంతా మైలవరం డ్యాం ద్వారా పెన్నానదిలోకి నీరు వదులుతారని.. ఇప్పటికే గుంతలమయమైన పెన్నా పరిసర ప్రాంతాల నీరంతా అక్కడికి చేరి గుంతలు కనపడడంలేదన్నారు. ఇది చాలా ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక దందాపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏసుదాసు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జమ్మలమడుగు సిపిఎం కమిటీ సభ్యులు దాసరి విజయ్, ఆదాము పాల్గొన్నారు.

దెబ్బతిన్న సోమాపురం ఎస్‌సి కాలనీ రోడ్డు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని సోమాపురం నుంచి ఎస్‌సి కాలనీకి వెళ్లే రోడ్డు దెబ్బతింది. తార రోడ్డు పూర్తిగా దెబ్బతిని కంకర రాళ్లు బయటపడ్డాయి. దారి వెంబడి పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఏడాది క్రితం మొర్రాయపల్లి, ఆనందాశ్రమం రోడ్డు నూతనంగా నిర్మించే సమయంలో ట్రాక్టర్లు, లారీలు ఈ మార్గాన ఎక్కువగా రాకపోకలు సాగించాయి. రోడ్డు బాగా దెబ్బతింది. కొన్ని ప్రదేశాల్లో భారీ వాహనాల తాకిడితో కంకర రాళ్లు బయటపడి గుంతలు ఏర్పడ్డాయి. ఎస్‌సి కాలనీవాసులు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు. ప్రస్తుతం వివి కోటాలు మీదుగా మైదుకూరుకు వెళ్లాల్సివస్తోందని పేర్కొంటున్నారు. సోమాపురం మీదుగా రోడ్డును ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని, సచివాలయానికి, రేషన్ బియ్యానికి కాలనీ వాసులు ఈ మార్గంలో ప్రయాణించాల్సి ఉందన్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సునీతకు నగదు అందజేస్తున్న రామమునిరెడ్డి, నాయకులు

టిడిపి కార్యకర్తకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక క్రిష్టియన్ కాలనీలో నివాసం ఉన్న టిడిపి అభిమాని బండి రవి కుటుంబానికి ఆ పార్టీ పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవి రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. ఆటో డ్రైవర్ బండి రవి ఆర్థిక సమస్యలతో రెండు రోజుల క్రితం మృతి చెందాడు. ఆ సందర్భంగా బిటెక్ రవి మృతదేహాన్ని సందర్శించి, రవి కుటుంబాన్ని ఆదుకొంటానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో శని వారం ఆయన నగదు పంపించారు. టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు రవి ఇంటికి వెళ్లి ఆయన సతీమణి సునీతకు అంద జేశారు. ఈ సందర్భంగా రామమునిరెడ్డి మాట్లాడుతూ పిల్లల పేరు మీద ఫిక్స్ డ్ డిపాజిట్ చేసేందుకు రూ.లక్ష ఇచ్చినట్లు చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చి న వెంటనే మృతుడి కుటుంబాన్ని మరింత ఆదుకునేందుకు సహాయ సహ కారాలు అందిస్తామని బిటెక్ చెప్పినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫైనాన్స్ కార్పొరే ఒషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, జయ చంద్రారెడ్డి, తెలంగాణ వలి, జబిబుల్లా, వీరబద్ర, ఈశ్వరయ్య, మహమ్మద్, వేమ కుమార్, రెడ్డి కిషోర్, నాగ సుబ్బయ్య, మడక శ్రీనివాసులు, డక్కా రమేష్, మహ బూబ్ షరీఫ్, పిపి చెంద్రాయుడు, గొటూరు నాగభూషణం, వెంకటయ్య పాల్గొన్నారు.

ఘనంగా బిటెక్ రవి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, అబ్దుల్ ఆధ్వర్యంలో కడప బైపాస్ రోడ్డులో కేక్ కట్ చేశారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిమ్మకాయల మహమ్మద్ దర్బార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. రాజీవ్‌నగర్ కాలనీలో ఉన్న మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానంతోపాటు దుస్తులను మైనార్టీ నాయకుడు అబ్దుల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, జయచంద్రారెడ్డి, నిమ్మకాయల దర్బార్, వేమకుమార్, పిపి చెంద్రాయుడు, పోతిరెడ్డి శివ, రెడ్డి కిషోర్, డివి సుబ్బారెడ్డి, గోగుల మల్లికార్జున, కత్తులూరు నాగసుబ్బయ్య, మడక శ్రీనివాసులు, డక్కా రమేష్, జబిబుల్లా పీరా సాహెబ్, మహమ్మద్, మహబూబ్ షరీఫ్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

16న నిరసనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కార్మిక, రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 16న దేశవ్యాపితంగా నిర్వహిస్తున్న సమ్మెకు రైతులు, కార్మికులు పెద్దఎత్తున మద్దతివ్వాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. వామపక్ష కార్మిక సంఘాలు శనివారం స్థానిక ఎన్‌జిఒ హోంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ, సిపిఐ నాయకులు రామయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలన్నీ రద్దు చేసి, కార్మికులకు స్వేచ్ఛలేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచన చేస్తోందన్నారు. కిసాన్‌మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తోందన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. స్వామినాధన్ కమిటీ సిఫారసుల మేరకు అన్ని పంటలకు 50శాతం మేరకు మద్దతు ధర చట్టం చేయాలన్నారు. కేరళ తరహాలో రుణ సదుపాయం ఉపశమన చట్టం చేయాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలన్నారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలన్నారు. కడప ఉక్కును నిర్మించాలన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ పంటల బీమా వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధి హామీకి బడ్జెట్లో రూ.2లక్షల కోట్లు కేటాయించి, 200రోజులకు పెంచాలన్నారు. ఆహారభద్రత చట్టాన్ని పటిష్టపరచాలన్నారు. సమావేశంలో సిఐటియు కార్యదర్శి విజయకుమార్, ఎఐటియుసి కార్యదర్శి సుబ్బరాయుడు, మున్సిపల్ సంఘ కార్యదర్శి సాల్మన్, రాఘవ, అధ్యక్షులు చంటి, గుర్రమ్మ, ఆటోయూనియన్ కార్యదర్శి శేఖర్, హరి, అంగన్వాడీ సంఘ కార్యదర్శి సుబ్బలక్ష్మి, గీత ఎలెక్ట్రిసిటీ సంఘ కార్యదర్శి బాలసుబ్బయ్య, లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ సంఘం నాయకులు ఏసోబు, మద్దిలేటి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అరాచక పాలనపై లోకేష్ పూరించిన నాదమే 'శంఖారావం'

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, వైసిపి నాయకుల అరాచ కాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన నాదమే శంఖారావం అని తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్‌రెడ్డి, విశ్వనాథ, రాఘవరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, గురివిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటిస్తారన్నారు. ఈ సందర్భంగా జగన్‌రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలను ప్రజలు, కార్యకర్తలకు వివరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు శంఖారావం అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.

మేనిఫెస్టోను ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి భార్య మౌనిక తెలిపారు. శనివారం 3వ వార్డు శాస్త్రినగర్ వద్ద బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణం, రూరల్ ప్రాంతాల్లో పదేళ్లలో అభివృద్ధి ఏమాత్రం ముందుకు సాగలేదన్నారు. ఎక్కడ చూసినా దుర్గంధం, దోమలు, పాడైపోయిన రోడ్లు, పనిచేయని వీధిలైట్లు ఇలా సమస్యల వలయంగా మారాయన్నారు. ఈ ఎమ్మెల్యే పాలనలో నియోజకవర్గం అభివృద్ధికి దూరమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో జివి ప్రవీణ్‌కుమార్ రెడ్డికి ఓటు వేసి, ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో 3వ వార్డు సుబ్రహ్మణ్యం, రాజా, హోటల్ మధు, వార్డ్ సబ్బు, పొట్టిపాటి గంగాధర్, మజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, పొద్దుటూరు పట్టణ బిసి సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, భగసింగ్ కాలనీ పట్నం మాబాషా, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, ఆరో వార్డు మైనారిటీ కమాల్ బాషా, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



చల్లా రాజగోపాల్‌ను సత్కరిస్తున్న వెటర్నరీ వైద్యులు భాస్కర్

'చల్లా' అభినందనీయులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

సేవా కార్యక్రమాలకు నిదర్శనం రాష్ట్ర బిసి నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్, షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ అని వెటర్నరీ వైద్యులు భాస్కర్ కొనియాడారు. చల్లా ఆధ్వర్యంలో శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ వద్ద దాదాపు 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు భాస్కర్ మాట్లా డుతూ చల్లా రాజగోపాల్ యాదవ్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. పేదల ఆకలి తీరుస్తున్న రాజగోపాల్ యాదవ్ అభినందనీయులని పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే సంకల్పంతో ప్రజల్లో గుర్తింపు తెచ్చుకుంటున్న రాజగోపాల్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నివేదికలను వెంటనే పంపాలి : జెసి

ప్రజాశక్తి - వేంపల్లె

రోడ్డు నిర్మాణానికి సంబంధించి నివేదికలను వెంటనే పంపించాలని జెసి గణేష్‌కుమార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి నిర్మాణం వల్ల కోల్పోతున్న పంట భూములను శనివారం ఆయన పరిశీలించారు. చాగలమర్రి-రాయచోటి జాతీయ రహదారిని స్థానిక కడప రోడ్డులో ఉన్న వే బ్రిడ్జి సమీపంలో నుండి వేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం పంట భూములను రెవెన్యూ అధికారులతో కలిసి జెసి పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో దాదాపు 150 మందికి చెందిన 43 ఏకరాల భూములు, స్థలాలు కోల్పోతున్నట్లు రెవెన్యూ అధికారులు జెసి దృష్టికి తెచ్చారు. ఈ నివేదికలను వెంటనే పంపించాలని జెసి రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఏ ఒక్కరికీ నష్టం కలగకుండా బాధితులందరికీ సమాచారం ఇవ్వాలని సూచించారు. రోడ్డు నిర్మాణానికి రైతులు సహకరించేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల ఆర్‌డిఒ వెంకటేష్, తహశీల్దార్ వెంకటేష్ నాయక్, ఆర్ఐ లోకేష్, మండల సర్వేయర్ శివారెడ్డి, విఆర్‌ఒలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ సంకల్పమని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎర్రగుంట్ల నగర పంచాయతీలోని 12వ కౌన్సిల్ వారులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందారని తెలిపారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, వార్డు ఇన్‌ఛార్జి యూసఫ్, జడ్పిటిసి బాలయ్య, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ షర్ఫుద్దీన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం ఉన్నతమైంది

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రక్తం దొరకడం ఎంతో కష్టంగా ఉందని, యువత సేవా దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేసి మనిషి ప్రాణాన్ని నిలబెట్టడంలో సహాయం చేయాలని నెహ్రూ యువ కేంద్ర అధికారి మణికంఠ అన్నారు. శనివారం జెబివిఎస్ ది ప్రజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఔషధ సమర్పణలో భాగంగా నగరంలోని స్థానిక నాగార్జున మహిళ డిగ్రీ కళాశాల, కడప యూత్ హాస్టల్ లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ రక్తదానం ప్రాణ దానంతో సమానమని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ సంస్థ వ్యవస్థాపకులు అశోక్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో రక్తం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రక్తదాన శిబిరంలో అబ్బాయిలే కాకుండా 20 మందికి పైగా నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు రక్తదానం చేయడం హర్షణీయమన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి అభినందించారు. కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ సుబ్బనరసయ్య,రిమ్స్ సిబ్బంది, సంస్థ సభ్యులు అయిషా, ప్రియా, మహిత, సులేమాన్, యుగంధర్, మునివర్ధన్, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహారాజశ్రీ కడప ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P.No. 67/2023

షేక్ యూనస్ బాష, తండ్రి షేక్ జిలాని బాష, వయస్సు 31 సం။లు, ముస్లిం, నివాసం డోర్ నెం.10/931, పైన, బెల్లం మండి వీధి, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా.

...పిటిషనరు/డెటార్

వర్సెస్

1. చాన్ బాష, వయస్సు 50 సం။లు, ముస్లిం, ఫైనాన్స్ బిజినెస్, నివాసం డోర్ నెం.11/88, కుమ్మరికుంట వీధి, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా (సెల్ నెం.8125531326).
2. అబ్దుల్ హాది, వయస్సు 38 సం။లు, ముస్లిం, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, నివాసం డోర్ నెం. 19/361, యస్.ఎఫ్.యస్. వీధి, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా. (సెల్ నెం.8008882260).
3. సయ్యద్ సబీర్, తండ్రి సయ్యద్ అబ్దుల్ జలీల్, వయస్సు 28 సం။లు, ముస్లిం, ఏ/సి మెకానిక్, నివాసం డోర్ నెం.54/62-6-4, కాగితాల పెంట, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా. (సెల్ నెం.7780510185).
4. షేక్ రబ్బాని, వయస్సు 39 సం။లు, ముస్లిం, రియల్ ఎస్టేట్, నివాసం డోర్ నెం. 9/84-19, ఏ1 నగర్, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా. (సెల్ నెం.9985180121).
5. ఖాజిం, వయస్సు 31 సం။లు, ముస్లిం, మొబైల్ టెక్నిషియన్, నివాసం డోర్ నెం.19/361, యస్.ఎఫ్.యస్. వీధి, కడప నగరం, వై.యస్.వర్.జిల్లా. (సెల్ నెం.9030477758).
6. బాబా ఫక్రుద్దీన్, తండ్రి యస్.లాలు సాహెబ్, వయస్సు 33 సం။లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, నివాసం డోర్ నెం.19/364, యస్.ఎఫ్.యస్. వీధి, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా. (సెల్ నెం.9703005925).
7. షేక్ మహమ్మద్ హనీఫ్, తండ్రి షేక్ మహమ్మద్ రఫీక్, వయస్సు 31 సం။లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, నివాసం డోర్ నెం.20/218, ఆకుల వీధి, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా. (సెల్ నెం.9000094043).
8. షేక్ మస్తాన్ వల్లి, తండ్రి షేక్ జిలాని బాష, వయస్సు 45 సం။లు, వ్యాపారం, ముస్లిం, నివాసం డోర్ నెం.14/561-11-1, నకాష్ వీధి, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా. (సెల్ నెం.7569696677).
9. సయ్యద్ ఇమ్రాన్, తండ్రి సయ్యద్ అల్లా బకాష్, వయస్సు 30 సం။లు, ముస్లిం, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, డోర్ నెం.50/261-పైన, రవీంద్ర నగర్, రాజ్ ఫంక్షన్ హాల్ ప్రక్కన, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా. (సెల్ నెం.9700678604).
10. ఏటూరు జయసింహ, వయస్సు 44 సం။లు, హిందూ, వ్యాపారం, నివాసం డోర్ నెం. 10/828, వెంకట రమణ జనరల్ స్టోర్, బెల్లం మండి వీధి, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా. (సెల్ నెం.7799611502).
11. అహ్మద్ నబీ, వయస్సు 48 సం။లు, ముస్లిం, వ్యాపారం, యల్.జి.,స్పేర్ పార్ట్స్, నివాసం డోర్ నెం.99-113-పైన, అంగడి వీధి, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా. (సెల్ నెం.9985308184).
12. షరీఫ్, వయస్సు 35 సం။లు, ముస్లిం, వ్యాపారం, యస్.యం.యస్., స్పేర్ పార్ట్స్, నివాసం డోర్ నెం.32-108-4, అఫ్జల్ ఖాన్ కాలనీ, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా. (సెల్ నెం.7331162028).
13. మైను, వయస్సు 38 సం။లు, ఎలక్ట్రిషియన్, నివాసం డోర్ నెం.100-193, భాకరాపేట, యర్రముక్కపల్లి, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా. (సెల్ నెం.9849223685).
14. ఉమా, వయస్సు 50 సం။లు, ఫైనాన్సియర్, నివాసం డోర్ నెం.5/160, నబీకోట, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా. (సెల్ నెం.9440428938).
15. షాజహాన్, తండ్రి యస్.ఇస్మాయిల్, వయస్సు 32 సం။లు, ముస్లిం, డోర్ నెం. 47/43-2, రవీంద్ర నగర్, కడప నగరం, వై.యస్.ఆర్.జిల్లా. (సెల్ నెం.9885835144).

...రెస్పాండెంట్లు/క్రెడిటర్స్

జనరల్ నోటీసు

పైన తెలిపిన పిటిషనరు/డెటార్ తనను ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుచు రాజశ్రీ కడప ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు యందు ఐ.పి.నెం.67/2023పై తెలిపిన రెస్పాండెంట్/క్రెడిటర్స్ పైన దాఖలు చేసి వున్నారు. సదరు కేసు 27-02-2024వ తేదిన ఉదయం 10.30 గం॥లకు వాయిదా ఉన్నది. ఎవరికైనా, ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ప్రత్యక్షముగా కానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకోవలెను, లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

SHAIK SHABBEER HUSSAIN,
YAZDANI BASHA,
POLI SIVA KRISHNA,
Advocates,
Kadapa City.
Cell No.9182542755 & 9985123049.